# SCULPTURAL WORKSHOP

తేది:21.08.2017

ద్రావిడ విశ్వవిద్యాలయం మరియు కర్ణాటక శిల్పకళా అకాడెమీ వారు సంయుక్తంగా సోమవారం వర్సిటీ ఎమెనో భవనంలో శిలాశిల్పకళా శిబిరాన్ని వర్సిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ అధ్యక్షతన ప్రారంభించారు. ఈ శిబిరంలో ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఉప సభాపతి డా. మండలి బుద్ధ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రపంచంలో అత్యద్భుత శిల్ప సంపద అమరావతిలో వుందన్నారు. ఈ శిల్ప సంపదను బ్రిటీషు మ్యూజియంలో రక్షణతో కాపాడుతున్నారన్నారు. శిల్పకళ కర్ణాటక రాష్ట్రంలో విజయనగర రాజుల కాలంలో పరిఢవిల్లిందన్నారు. ఈ కార్యశాలను ప్రారంభించడం నా అదృష్టమన్నారు. ద్రావిడ విశ్వవిద్యాలయంలో శిలాశిల్ప శిబిరాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ శిబిరంలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన 21 శిల్ప కళాకారులు పాల్గొని 16 రోజుల పాటు వివిధ రకాలైన పది శిల్పాలను తయారు చేస్తారు. ఈ కార్యక్రమంలో కన్నడ మరియు కల్చర్ విభాగం, బెంగళూరు జాయింట్‌డైరెక్టర్ అశోక్ ఎస్ చలువాది, ముఖ్య అతిథిగా ఆచార్య బి.గంగాధర్, డిపార్ట్‌మెంట్‌ఆఫ్ కన్నడ, బెంగళూరు విశ్వవిద్యాలయం, కీలకోపన్యాసం శ్రీ ఋ కాళాచార్, ఛైర్మన్, కర్ణాటక శిల్పకళా అకాడమి బెంగళూరు పాల్గొని ప్రసంగించారు. అనంతరం వర్సిటీ భాషా భవనం పక్కన ఏర్పాటు చేసిన రాతి బండలను కళాకారులు శిలలుగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని డా.మండలి బుద్ధ ప్రసాద్ గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ ఆచార్య జి.బాలసుబ్రమణియన్, రిజిస్ట్రార్ ఆచార్య బి.తిరుపతిరావు, డీన్‌ఆచార్య కె.శారద, కన్నడ విభాగ అధ్యాపకులు, వర్సిటీ బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.



**Sri Dr.Mandali Buddha Prasad, Hon'ble Deputy Speaker, A.P. Legislative Assembly Inaugurating Sculptural Workshop at Dravidian University**



**Hon'ble Vice-Chancellor Inaugurating Sculptural Workshop at Dravidian University**